## దుర్గా భవాని దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లా కంది మండలం కౌలంపేట గ్రామంలోని దుర్గ భవాని దేవాలయ సప్తమ వార్షికోత్సవ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. దుర్గ భవాని దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపించారు. సంగారెడ్డి నియోజకవర్గం లో ఆలయాలను అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఒక్క ఆలయానికి నాయొక్క వంతు కృషి సహకారం అందిస్తానీ ఆలయాలని ఒక దాటిపోయి ఉండి ప్రత్యేక పూజలతో రోజు నిత్య పూజలు చేయాలని నా యొక్క కోరిక అని ఆయన తెలిపారు. అలాగే రోజు ప్రజల మధ్యలో ఉండి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ప్రజల మేలుకోరం పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.

## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు వర్క్ షాప్2024

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 వర్క్ షాప్ కార్యక్రమం మరియు మండల సమావేశం హవేలి ఘనపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ్యత్వ జిల్లా ప్రముఖ రాగి రాములు ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. సెప్టెంబర్ 1 తేదీ నుంచి అక్టోబర్ నెల చివరి వరకు జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హవేలీ ఘనపూర్ మండల వ్యాప్తంగా విజయవంతం చేయగలరని కార్యవర్గ సమావేశానికి విచ్చేసినటువంటి బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆపై స్థాయి నాయకులందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్ చారి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు రూపేందర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్యామ్ యువ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కుమార్ నాయక్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల 43వ వార్షికోత్సవ వేడుకలు



వాస్తవ తెలంగాణా న్యూస్ ప్రతినిధి మెదక్ ఆంజనేయులు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి నేటికి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 1981 ఆగస్టు 30న ఈ కళాశాల ఏర్పడి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత ఉ ద్యోగాలలో, వృత్తి, వ్యాపారాలలో స్థిరపడేలా కృషిచేసిన సిబ్బందిని అందరినీ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజులలో మరింత కృషిచేసి కళాశాల అభివృద్ధికి దోహదం చేస్తామని ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... కలకత్తాలో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి, కలెక్టర్ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ ట్రైనింగ్ డాక్టర్ పై కలకత్తాలో జరిగినటువంటి అత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేయకుండా శిక్ష వేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ఆమె ప్రశ్నించారు. రోజు ఈ రాష్ట్రంలోనైనా నాలుగైదు అగైత్యాలు జరుగుతూనే ఉన్నాయి కానీ కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పట్టించుకోవడం లేదు సంఘం సభ్యులందరూ మొండిపడ్డారు. తక్షణమే అత్యాచార నిందితుడిని అందర్నీ అరెస్టు చేసి ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎస్పీ రూపేస్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, బిపిఎంలు రవీందర్, జయశ్రీ, మల్లేశం, శ్రీనివాస్ మహిళా సమైక్య సంఘం మహిళలు అందరూ పాల్గొన్నారు.




## రేపటి నుంచి రైతు సంఘం శిక్షణ తరగతులు.




సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లా తెలంగాణ రైతు సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ఈనెల 31 నుంచి సెప్టెంబర్ రెండవ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని సుభాష్ గార్డెన్ లో జరుగుతాయని జిల్లా అధ్యక్షుడు రాజయ్య తెలిపారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో శుక్రవారం రైతుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి రైతు సంఘం నాయకులు శిక్షణ సమావేశాలకు హాజరుకావాలని కోరారు. రైతుల శిక్షణకు సమావేశంలో మాట్లాడుకుని రైతు నాయకులు పంటలను ఇలా పండించాలి వ్యవసాయం ఎలా అభివృద్ధి చెందా తుంది అని అంశంపై మాట్లాడాలని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ ప్రకారం వ్యవసాయం చేస్తే బాగుంటుందా పాత టెక్నాలజీ ప్రకారం చేస్తే బాగుంటుందా అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, సంజీవులు పాల్గొన్నారు.

## మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డొనేషన్..




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు.. శుక్రవారం ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్ వి లక్ష్మి ఫౌండేషన్ హైదరాబాద్ వారు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సుమారు 15 లక్షల రూపాయలు డొనేషన్ ఇవ్వనున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. సామాజిక సేవలో పలు రకాల సేవలు అందిస్తున్న ఎన్వీ లక్ష్మీ ఫౌండేషన్ వారు చైల్డ్ ఎడ్యుకేషన్, మౌలిక వసతుల ఏర్పాటు, అవయవ దానము మొదలైన అంశాలలో ఈ సంస్థ ఎన్నో సేవలు అందిస్తున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు నిష్టల మోహన్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక సేవలో పలు రంగాలలో విస్తృతంగా సేవలు చేస్తున్నట్టు తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, మెడికల్, ఇంజనీరింగ్ మరియు ఫిజియోథెరపీ వంటి కోర్సులలో తమ సంస్థ నుండి సుమారు 120 మంది విద్యార్థులు ప్రయోజనాన్ని పొంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు సేవను అందించడమే తమ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఈ సందర్భంగా మోహన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ కళాశాలలో మరియు పాఠశాలలలో తమ సేవను నిరంతరంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. తమ సంస్థ మంజూరు చేసిన తరువాత ఈ నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా టాయిలెట్స్ ని నిర్మించడానికి వినియోగించనున్నట్టు తెలిపారు. సుమారు 15 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి ముందుకు రావడం పట్ల కళాశాల విద్యార్థినులు, ప్రిన్సిపల్ , అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది హర్షాన్ని వ్యక్తం చేశారు.

## జర్నలిస్ట్ కాలనీలో వీధి దీపాలు,మంచినీటి ఏర్పాటు:ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరువు మండలం పరిధిలోని పోచారం గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలు, మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్లను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. హాజరైన గ్రామీణ నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భోజనం నాణ్యతగా లేకుంటే కఠిన చర్యలు: ఎస్సీ కమిషన్ చైర్మన్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు భోజనం నాణ్యతగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. పటాన్చెరు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సమావేశంలో గురుకుల ఆర్ సి ఓ భీమయ్య పాల్గొన్నారు.

## నూతన బస్సును ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రెండు నూతన బస్సు సర్వీస్ లను శుక్రవారం పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ బస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బస్సు పటేల్ కూడా బీహెచ్ఎల్ మెట్రో కాలనీ నుండి బయలుదేరి బీరంగూడ, లింగంపల్లి, అల్విన్ క్రాస్ రోడ్స్, కొండాపూర్ హైటెక్ సిటీ రాయదుర్గం మెట్రో స్టేషన్ టోలిచౌకి మీదుగా మెహదీపట్నం వెళ్తుందని, నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## పటాన్చెరులో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్




పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని 113 వ డివిజన్ లోని చెరువులను నగర మేయర్ విజయలక్ష్మి గురువారం సందర్శించారు. స్థానిక పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి డివిజన్ పరిధిలోని పలుచెరువులను పరిశీలించి గణేష్ నిమజ్జన ఏర్పాటులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మహత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాల వెల్దుర్తి యందు ఉచిత వైద్య శిబిరం జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి.ఎం.ఆర్ హాస్పటల్ వారి సహకారంతో ముఖ్య అతిథులు జిఎంఆర్ హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ జె వెంకటరమణ జిఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణ్ రావు జిఎంఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సి.యం.ఆర్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ నిహారిక డాక్టర్ శివ డాక్టర్ వెంకట్ గార్లు 245 మంది విద్యార్థులను పరీక్షించి అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి తగిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సీజనల్ జ్వరాలు, అలెర్జీలు, తలనొప్పి మరియు రక్తహీనత, చర్మ సంబంధించిన సమస్యలను విద్యార్థులలో ముందుగానే గుర్తించి అనారోగ్య సమస్యలను నయం చేయడానికి ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరం అనంతరము సమావేశం ఏర్పాటు చేసి చేతుల పరిశుభ్రత గురించి, మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని, చాలామంది విద్యార్థినులు రక్తహీనతతో బాధపడుతుంటారని ఈ సమస్య నుంచి దూరంగా ఉండడానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలపడం జరిగింది, చర్మ వ్యాధులతో ఎక్కువగా హాస్టల్లో ఉండే విద్యార్థులు బాధపడుతుంటారు కావున చేతులు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లందరూ విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం సరైన సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిని మరియు సీ.ఎం.ఆర్ హాస్పిటల్స్ వైద్య బృందాన్ని



అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.యం.ఆర్ హాస్పిటల్స్ కో- ఆర్డినేటర్ రాజ్ నారాయణ , వైద్య నిపుణులు నిహారిక, శివ, వెంకట్, జిఎంఆర్ హైవే ప్రాజెక్టు మేనేజర్ జె వెంకటరమణ, జిఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణ్ రావు జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ కూడిపుడి, పిన్సిపాల్ వందన , ఏటీపీ గౌసియా, హెల్త్ సూపర్వైజర్ స్రవంతి, పి ఈ టి వెన్నెల మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు..

